బుధవారం 16 అక్టోబర్ 2024 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి వెలుగులు

- 'పల్లె పండుగ' విజయవంతం పట్ల సీఎం చంద్రబాబు సంతోషం
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కు అభినందనలు

2

# జాబ్ ఫస్ట్!



- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం
- ఎక్కువ ఉద్యోగాలు ఇస్తే అదనపు ప్రోత్సాహకాలు
- సిద్ధమైన ప్రభుత్వ కొత్త పాలసీలు
- అమల్లోకి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్
- పారిశ్రామిక రంగం పరుగులు పెట్టేలా కార్యాచరణ
- సీఎం చంద్రబాబు వరుస సమీక్షలతో కసరత్తు కొలిక్కి
- నేడు క్యాబినెట్ ముందుకు కీలక పాలసీలు

2 లో



ఐటిఐ, పాలిటెక్నిక్ పూర్తిచేసిన..

## ప్రతి ఒక్కరికీ ఉద్యోగం రావాలి!

- అందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళిక ప్రక్షాళన
- నెలాఖరులోగా మంగళగిరిలో స్కిల్ సెన్సస్ పూర్తిచేయాలి
- మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుకు ప్రణాళికలు సిద్ధం చేయండి
- స్కిల్ డెవలప్‌మెంట్ సమీక్షలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

3 లో

## 'మద్యం'పై జగన్ పిచ్చిప్రేలాపనలు

- కల్తీ మద్యంతో దోపిడీ ఆగిందనే ఏడుపు
- అత్యంత పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు
- ప్రభుత్వంపై నమ్మకంతో మహిళలు కూడా దరఖాస్తు చేసుకున్నారు
- షాపుల కేటాయింపుపై జగన్ రెడ్డి విమర్శలు హేయం
- జగన్ రెడ్డి కల్తీ బ్రాండ్లతో రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేశారు
- విలువల గురించి మాట్లాడే జగన్ గత ఐదేళ్ల వ్యాపారంపై సమాధానం చెప్పాలి
- సిండికేట్ అయ్యారనే జగన్ వ్యాఖ్యలపై మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం

5 లో



జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రుల నియామకం

2

దక్షిణకోస్తా, రాయలసీమలో..

## నేడు, రేపు అతిభారీ వర్షాలు

- వాతావరణశాఖ హెచ్చరిక
- అధికారులతో మంత్రి అనిత వరుస సమీక్షలు
- కలెక్టర్లను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు ఆదేశాలు
- తిరుమలలో తెరిపిలేని వానతో భక్తుల ఇక్కట్లు

9

మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలకు మోగిన నగారా!

14



## నాలెడ్జ్, ఇన్నోవేటివ్ హబ్‌గా రాష్ట్రం

వడివడిగా మంత్రి లోకేష్ అడుగులు

- విద్యార్థులను నూతన ఆవిష్కరణలవైపు ప్రోత్సహించేలా చర్యలు
- కుప్పంలోని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌తో కలిసి సామర్థ్యాల పెంపునకు కృషి
- రీజనల్ సైన్స్ సెంటర్ల అభివృద్ధికి కార్యాచరణ

3 లో



అత్తాకోడళ్లపై అత్యాచార ఘటనలో..

## 48 గంటల్లో నిందితుల అరెస్ట్

- వేగంగా శిక్ష పడేలా విచారణకు ప్రత్యేక కోర్టు
- మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలను ఉపేక్షించేది లేదు
- వారి భద్రతకు సీఎం చంద్రబాబు అత్యధిక ప్రాధాన్యత
- అత్యాచారాలు, దాడులకు పాల్పడే వారిపై తక్షణమే కఠిన చర్యలు
- హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడి

6 లో

తాడేపల్లి ప్యాలెస్ ఫెన్సింగ్‌కు

## రూ.12.85 కోట్ల ఖర్చా?

- చైనా వాల్‌లా జగన్‌రెడ్డి ఇంటికి ఇనుప కంచె
- ప్రజాధనం దుర్వినియోగం చేసి విలాసాలా?
- అది సింహం లక్షణమా... పిల్లి కూడా సిగ్గు పడుతుంది
- రూ.5 వేల కోట్ల ఖర్చుకు ఏం సమాధానం చెబుతావు?
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

8 లో





## ఇది పేదల ప్రభుత్వం

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య
- ఒంటరి మహిళకు ఇల్లు, కుమారుడికి ఉద్యోగం
- టీడీపీ కార్యాలయంలో సంబంధిత పత్రాల అందజేత

7 లో

## జోగి రమేష్ అండతో ఆస్తి కబ్జా చేశారు

- విడదల రజని బంధువునని చెప్పుకుంటూ స్కూల్ బిల్లులు తినేశారు
- పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో అక్రమాలు
- ఇళ్ల బిల్లులు మంజూరు చేయకుండా అడ్డుకున్నారు
- గత పాలకుల దుర్మార్గాలకు బలైపోయాం
- మంత్రి కొల్లు రవీంద్రకు బాధితుల మొర
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్‌కు తరలివచ్చిన అర్జీదారులు

7 లో



## గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి వెలుగులు

- 'పల్లె పండుగ' విజయవంతం పట్ల సీఎం చంద్రబాబు సంతోషం
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కు అభినందనలు



అమరావతి(చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్దేశించిన 'పల్లె పండుగ' కార్యక్రమం విజయవంతంగా సాగుతుండటం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు ఆనందం వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని 13,326 గ్రామాల్లో మొత్తం 30వేల పనులు చేపట్టాలనే బృహత్ సంకల్పాన్ని కార్య రూపంలోకి తీసుకువచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు అభినందనలు తెలిపారు. రూ.4,500కోట్ల ఖర్చుతో చేస్తున్న అభివృద్ధి పనులు గ్రామాల్లో ఉపాధి కల్పి స్తూ పల్లెల్లో మళ్లీ వెలు గులు తెస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పల్లెల్లో సంతోషాలు నింపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పేందుకు తాను చాలా సంతోషిస్తున్నా నని ఎక్స్‌లో సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు.

## నేడు రాష్ట్ర క్యాబినెట్ భేటీ

అమరావతి(చైతన్యరథం): సీఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన బుధవారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగ నుంది. మహిళలకు ఏడాదికి 3ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకా నికి ఈ సమావేశంలో ఆమోదం తెలిపే అవకాశం ఉంది. చెత్త పన్ను రద్దు, వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపు, 13 కొత్త మున్సిపాలిటీల్లో 190పోస్టుల భర్తీపై క్యాబినెట్ చర్చించనుంది. పారిశ్రామిక రంగంపై 5-6 నూతన పాలసీలు క్యాబినెట్ ముందుకు వస్తాయని తెలుస్తోంది.

### పైడితల్లి అమ్మవారి ఆశీస్సులతో
## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి
**- మంత్రి లోకేష్**

అమరావతి(చైతన్యరథం): విజయనగరం పైడితల్లి అమ్మవారి సిరిమాను ఉత్సవం సందర్భంగా రాష్ట్ర విద్య,ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సుల తో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నానన్నారు.

### జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రుల
## నియామకం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు ఇన్ ఛార్జి మంత్రులను ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొందరు మంత్రులకు రెండేసి జిల్లాల బాధ్యతలు అప్పగించారు. ఆ వివరాలు...

| | |
|---|---|
| శ్రీకాకుళం | - కొండపల్లి శ్రీనివాస్ |
| విజయనగరం | - వంగలపూడి అనిత |
| పార్వతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ | - అచ్చెన్నాయుడు |
| విశాఖపట్నం | -డోలా బాలవీరాంజనేయస్వామి |
| అల్లూరి సీతారామరాజు | - గుమ్మిడి సంధ్యారాణి |
| అనకాపల్లి | - కొల్లు రవీంద్ర |
| కాకినాడ | - పొంగూరు నారాయణ |
| తూర్పుగోదావరి, కర్నూలు | - నిమ్మల రామానాయుడు |
| ఏలూరు | - నాదెండ్ల మనోహర్ |
| పశ్చిమగోదావరి, పల్నాడు | - గొట్టిపాటి రవికుమార్ |
| ఎన్టీఆర్ | - సత్యకుమార్ యాదవ్ |
| కృష్ణా | - వాసంశెట్టి సుభాష్ |
| గుంటూరు | - కందుల దుర్గేష్ |
| బాపట్ల | - కొలుసు పార్థసారథి. |
| ప్రకాశం | - ఆనం రామనారాయణరెడ్డి |
| నెల్లూరు | - ఎన్ఎండీ ఫరూక్ |
| నంద్యాల | - పయ్యావుల కేశవ్ |
| అనంతపురం | - టీజీ భరత్ |
| శ్రీసత్యసాయి, తిరుపతి | - అనగాని సత్యప్రసాద్ |
| వైఎస్ఆర్ | - ఎస్.సవిత |
| అన్నమయ్య | - బీసీ జనార్దన్‌రెడ్డి |
| చిత్తూరు | - మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి |

# జాబ్ ఫస్ట్!

- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం
- ఎక్కువ ఉద్యోగాలు ఇస్తే అదనపు ప్రోత్సాహకాలు
- సిద్ధమైన ప్రభుత్వ కొత్త పాలసీలు
- అమల్లోకి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్
- పారిశ్రామిక రంగం పరుగులు పెట్టేలా కార్యాచరణ
- సీఎం చంద్రబాబు వరుస సమీక్షలతో కసరత్తు కొలిక్కి
- నేడు క్యాబినెట్ ముందుకు కీలక పాలసీలు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ నూతన పాలసీలు సిద్ధమయ్యాయి. బుధవారం జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో 5-6 కీలక నూతన పాలసీలు చర్చకు రానున్నాయి. రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని తిరిగి పరుగులు పెట్టించేందుకు కూటమి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అందుకు అనుగుణంగానే కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందించింది. ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా 5 ఏళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేలా నూతన పాలసీ తయారయింది. మూడు నెలల పాటు కొత్త పాలసీలపై విస్తృత కసరత్తు చేసి ఆయా శాఖల అధికారులు పాలసీలు సిద్ధం చేశారు. ఇప్పటికే దాదాపు 10 శాఖల్లో నూతన విధానాలను సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వరుస సమీక్షలతో పలు శాఖల్లో నూతన విధానాలపై కసరత్తు కొలిక్కి వచ్చింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమల్లోకి తెచ్చేలా కొత్త పాలసీలు రూపొందించారు.



జాబ్ ఫస్ట్ (ఉద్యోగ కల్పనే ప్రధాన లక్ష్యం) అనే లక్ష్యంతో ప్రభుత్వం పాలసీలు సిద్ధం చేసింది. సీఎం చంద్రబాబు పర్యవేక్షణలో పరిశ్రమ వర్గాల అభిప్రాయాలు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఉత్తమ విధానాల ఆధారంగా అధికారులు కొత్త పాలసీలు రూపొందించారు. బుధవారం జరిగే మంత్రివర్గ సమావేశం ముందుకు 5-6 ప్రభుత్వ నూతన పాలసీలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్, ఎలక్ట్రానిక్స్, క్లీన్ ఎనర్జీ, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కులు, తదిర పాలసీలు క్యాబినెట్ ముందుకు తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ముందుగా పెట్టుబడులు పెట్టిన వారికి పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చేలా ప్రతిపాదనలు రూపొందించారు. అలాగే ఎక్కువ ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు అదనంగా 10 శాతం ప్రోత్సాహకం ఇచ్చేలా ఇండస్ట్రియల్ పాలసీలో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంపై సుదీర్ఘంగా కసరత్తు చేశారు. ఒక కుటుంబం.. ఒక పారిశ్రామిక వేత్త అనే కాన్సెప్ట్ తో ఎంఎస్ఎంఈ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తోంది. విద్యుత్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా ఉండేలా క్లీన్ ఎనర్జీ పాలసీని రూపొందించారు.

### కడప అమీన్ పీర్ దర్గా
## ఉర్సు ఉత్సవాలకు రండి..

నవంబర్ 16 నుండి 20 వరకు జరగనున్న కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలకు హాజరు కావాలంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని దర్గా పెద్దలు ఆహ్వానించారు. సచివాలయంలో సీఎంను మంగళవారం కలిసి దర్గా ముతావల్లి ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా హుస్సేనీ ఆహ్వాన పత్రిక అందించారు.



## యువతకు మార్గదర్శి కలాం
**- టీడీపీ నేతల ఘన నివాళి**

అమరావతి (చైతన్యరథం): దేశ ప్రతిష్టను ఆకాశంలో నిలబెట్టేలా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత రక్షణ రంగం బలోపేతానికి విశేష కృషి చేసిన మిసైల్ మ్యాన్, మేధావి, నిరాడంబరుడు, మాజీ రాష్ట్రపతి, భారతరత్న, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళ వారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి పార్టీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ప్రపంచం గర్వించదగ్గ గొప్పశాస్త్రవేత్త. యువతకు మార్గదర్శి. జీవితాంతం దేశ ప్రతిష్టకోసం తపించిన దేశభక్తుడని ప్రశంసించారు. అందరూ కలాంను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కలాంను స్ఫూర్తిగా తీసుకుని, ఆధునిక యుగంలో అన్ని రంగాల్లోనూ భారతదేశం ముందుండేలా కొత్తకొత్త ఆవిష్కరణలతో యువత అడుగులు వేసి దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు టీడీ జనార్ధన్,ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా, పార్టీ నేతలు, టీఎన్టీయూసీ నాయకులు గొట్టుముక్కల రఘురామరాజు, ములక సత్యవాణి, పర్చూరి కృష్ణ, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, తదితర నేతలు పాల్గొని కలాంకుఘన నివాళులు అర్పించారు



## కలాం బోధనలు భావితరాలకు స్ఫూర్తి
**- సీఎం చంద్రబాబు నివాళి**

అమరావతి(చైతన్యరథం):మాజీ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలామ్ 93వ జయంతి సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నివాళులర్పించారు. సాధారణ కుటుంబం లో పుట్టి అసాధారణ ప్రజ్ఞాపాటవాలతో భారతదేశపు మిస్సైల్ మ్యాన్‌గా పేరు పొందిన భారతరత్న అబ్దుల్ కలామ్ అని కొని యాడారు. "కలలు కనండి... వాటిని సాకారం చేసుకోండి" అని ఆయన చేసిన బోధనలు భావితరాలకు ఎప్పటికీ మార్గ దర్శనం చేస్తాయన్నారు.



## చిరస్మరణీయులు కలాం
**- మంత్రి లోకేష్ నివాళి**

అమరావతి (చైతన్యరథం): మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా రాష్ట్రవిద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. దేశం కోసం, ప్రజల కోసం, విద్యార్థుల కోసం జీవితాంతం శ్రమిం చిన మహనీయుడు కలాం అని కొనియాడారు. విద్య, విజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక రంగాలకు ఎనలేని సేవలందించిన కలాం చిరస్మరణీయులని మంత్రి లోకేష్ అభివర్ణించారు.

# ఐటిఐ, పాలిటెక్నిక్ పూర్తిచేసిన..

# ప్రతి ఒక్కరికీ ఉద్యోగం రావాలి!

- అందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళిక ప్రక్షాళన
- నెలాఖరులోగా మంగళగిరిలో స్కిల్ సెన్సస్ పూర్తిచేయాలి
- మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుకు ప్రణాళికలు సిద్ధం చేయండి
- స్కిల్ డెవలప్‌మెంట్ సమీక్షలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్య పూర్తి చేసిన ప్రతిఒక్కరికీ ఉద్యోగం లభించే విధంగా పాఠ్యప్రణాళికలను ప్రక్షాళన చేయాలని అధికారులను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో మంగళవారం స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... తమ హయాంలో ఐటిఐ, పాలిటెక్నిక్ చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగం రావాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనా విధానానికి అనుగుణంగా స్కిల్ డెవలప్‌మెంట్ విభాగం పనిచేయాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ విభాగం చేపట్టే కార్యక్రమాల్లో అంతిమంగా మంచి ఫలితాలు రావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యాలకు అనుగుణంగా అనంతపురంలో ఆటోమోటివ్, కడప, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాలో బయోఫ్యూయల్, గోదావరి జిల్లాల్లో ఆక్వా, పెట్రో కెమికల్స్, ఉత్తరాంధ్రలో ఐటి, ఫార్మా, డిఫెన్స్ రంగాలపై ప్రభుత్వం ఫోకస్ చేస్తోంది.. ఆయా ప్రాంతాల్లోని ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు సంబంధిత రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సూచించారు. విదేశాల్లో బ్లూకాలర్ జాబ్స్‌కు విపరీతమైన డిమాండ్ ఉందని, డిమాండ్ ఉన్న బ్లూకాలర్ జాబ్స్‌ను గుర్తించి విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఒక్క జపాన్‌లోనే 50వేలమంది బ్లూ కాలర్, నర్సింగ్ ఉద్యోగులు కావాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 29 మోడల్ కెరీర్ సెంటర్లు మంజూరు కాగా, 12 ఇప్పటికే ప్రారంభమయ్యాయని అధికారులు తెలుపగా, మిగిలినవి కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గంలో కొనసాగుతున్న స్కిల్ సెన్సస్ పురోగతిపై మంత్రి లోకేష్ సమీక్షించారు. ఇప్పటివరకు 63,966 గృహాల్లోని 1,12,680 మందికి (42%) నైపుణ్యగణన పూర్తయిందని చెప్పారు. నియోజకవర్గంలో నెలాఖరు నాటికి స్కిల్ సెన్సస్ పూర్తిచేయాలని, ఇక్కడ గుర్తించిన లోపాలను సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్‌కు శ్రీకారం చుడతామని మంత్రి లోకేష్ చెప్పారు. స్కిల్ సెన్సస్ డేటాను ఇన్ఫోసిస్ వంటి ప్రఖ్యాత సంస్థలతో ప్రివాలిడేషన్ నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో కొత్తగా రాబోయే పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా స్కిల్ సెన్సస్ డేటా సిద్ధం చేయాలని చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో రాష్ట్రంలోని ప్రధాన కంపెనీల హెచ్ఆర్ లతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకోవాలని సూచించారు. మంగళగిరి నియోజకవర్గంలో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. కర్నాటకలోని ఉడిపిలో ఉన్న జెమ్స్ అండ్ జ్యుయలరీ సెంటర్‌ను అధ్యయనం చేశామని, త్వరలో ఆ సంస్థ అధికారులను రాష్ట్రానికి ఆహ్వానించి, వారి సూచనలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలో 7 ఎకరాల విస్తీర్ణంలో నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. స్కిల్ డెవలప్‌మెంట్ విభాగం అభివృద్ధి చేస్తున్న నైపుణ్యం పోర్టల్‌ను కేంద్రప్రభుత్వ జాబ్ పోర్టల్‌తో అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలని మంత్రి లోకేష్ సూచించారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి గుమ్మల దినేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కె.దినేష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ ఇమ్మని మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## నాలెడ్జ్, ఇన్నోవేటివ్ హబ్‌గా రాష్ట్రం

### వడివడిగా మంత్రి లోకేష్ అడుగులు



- విద్యార్థులను నూతన ఆవిష్కరణలవైపు ప్రోత్సహించేలా చర్యలు
- కుప్పంలోని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌తో కలిసి సామర్థ్యాల పెంపునకు కృషి
- రీజనల్ సైన్స్ సెంటర్ల అభివృద్ధికి కార్యాచరణ

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్స్‌ను తగ్గించడంతో పాటు రాష్ట్రాన్ని నాలెడ్జ్, ఇన్నోవేటివ్ హబ్‌గా రూపొందించేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వడివడిగా అడుగులు వేస్తున్నారు. ప్రాజెక్టు ఆధారిత, పీర్ టూ పీర్ లెర్నింగ్ విధానాలను దేశమంతటా నెలకొల్పుతున్న అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌తో కలిసి రాష్ట్ర విద్యార్థులను నూతన ఆవిష్కరణల వైపు ప్రోత్సహించేందుకు సంకల్పించారు. ఇప్పటికే విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు నేతృత్వంలో 1998లో కుప్పంలో 172 ఎకరాల విస్తీర్ణంలో అగస్త్య క్యాంపస్ క్రియేటివిటీ ల్యాబ్‌ను అద్భుతంగా ఏర్పాటు చేశారు. ఆ స్ఫూర్తితో రాష్ట్రంలోని రీజనల్ సైన్స్ సెంటర్స్‌ను అభివృద్ధి దిశగా తీసుకెళ్లనున్నారు. ఈ మేరకు ఉండవల్లిలోని నివాసంలో అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ప్రతినిధులు మంగళవారం మంత్రి నారా లోకేష్‌తో సమావేశమయ్యారు. దేశంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల్లో ఆసక్తి, సృజనాత్మకత, విశ్వాసాన్ని పెంపొందించేందుకు తాము చేపడుతున్న కార్యక్రమాలను ఫౌండేషన్ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా రాణించేలా, వారిలో వివిధ రకాల సామర్థ్యాల పెంపునకు అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ తో కలిసి స్టెమ్ ల్యాబ్స్, మొబైల్ స్టెమ్ ల్యాబ్స్, మోటార్ బైక్స్ ల్యాబ్, యంగ్ ఇన్‌స్ట్రక్టర్ లీడర్స్, ఉపాధ్యాయులే స్కూల్ వారీగా తక్కువ ఖర్చుతో ఏర్పాటుచేసుకోగలిగే సైన్స్ ల్యాబ్‌ల గురించి మంత్రి నారా లోకేష్ చర్చించారు.

రాష్ట్రంలోని విద్యార్థులకు క్రియేటివ్ లెర్నింగ్, సృజనాత్మకత పెంపునకు తాము అనుసరించబోయే విధానాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. విద్యార్థుల్లో సైన్స్ నాలెడ్జ్, నాయకత్వ పటిమ, సమస్యలను పరిష్కరించుకునే నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, ఆసక్తి, అవగాహన పెంపొందించడమే తమ సంస్థ లక్ష్యమన్నారు.

ఈ సమావేశంలో అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఛైర్మన్ రామ్ జీ రాఘవన్, సభ్యులు ఏ.ఆంజనేయులు, ముకుంద్ జగన్నాథ్, సీఎస్ సురేష్‌తో పాటు ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇంఛార్జ్ ఛైర్మన్ సీఏ పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై సమావేశం

- హామీ అమలుకు చంద్రబాబు కట్టుబడి ఉన్నారు
- రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి(చైతన్యరథం): బీసీలకు మేలు కలిగేలా సీఎం చంద్రబాబు మరో నిర్ణయం తీసుకోనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ డిక్లరేషన్‌లో భాగంగా బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై ఎనిమిది మంది బీసీ మంత్రుల సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాక్ కాన్ఫరెన్స్ హాలులో ఈ సమావేశం నిర్వహించ'నున్నట్లు తెలిపారు.

ఈ మేరకు మంగళవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా బీసీల రక్షణకు చట్టం చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో సీఎం చంద్రబా బు హామీ ఇచ్చారన్నారు. బీసీ డిక్లరేషన్‌లోనూ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. ఇందులో భాగంగా బుధవారం జరిగే సమావేశంలో తనతో పాటు మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, సుభాష్, కొండపల్లి శ్రీనివాస్ పాల్గొంటున్నారని తెలిపారు. హోంమంత్రి అనిత కూడా పాల్గొంటారని చెప్పారు.

బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనపై ఈ సమావేశంలో చర్చిస్తారని, తీసుకున్న నిర్ణయాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లను న్నామని తెలిపారు. త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమలయ్యేలా సీఎం కృతనిశ్చయంతో ఉన్నారని వివరించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి పలువురు దాతల విరాళం

## - సీఎం చంద్రబాబుకు చెక్కులు అందజేత

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధికి పలువురు దాతలు విరాళం అందించారు. వరద బాధితుల కోసం సీఎం చంద్రబాబు నాయుడుని సచివాలయంలో కలిసి మంగళవారం విరాళాల చెక్కులను అందించారు. దాతలను సీఎం అభినందించారు. చెక్కులు అందజేసిన వారిలో....

1. బొలిశెట్టి శ్రీనివాస్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే - రూ.83 లక్షలు (నియోజకవర్గ కూటమి నేతలు, ప్రజల భాగస్వామ్యంతో)
2. ఏపీ మొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ - రూ.5 లక్షలు
3. శ్రీ భానోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ - రూ.2 లక్షలు
4. వీఆర్ఆర్ వైభవ్ ఫ్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ - రూ.2 లక్షల 50 వేలు
5. వాకర్స్ ఇంటర్నేషనల్ ఎస్టీఆర్ డిస్ట్రిక్ - రూ.1 లక్ష 72 వేలు
6. కె.సి.హరి, పత్తికొండ టీడీపీ పరిశీలకులు -రూ.1లక్ష 61వేల 300
7. డబ్ల్యూబి ఫౌండేషన్ ట్రస్ట్ నెల్లూరు -రూ.1 లక్ష 50 వేలు
8. అక్కినేని నాగేశ్వరరావు కాలేజీ, గుడివాడ -రూ.1 లక్ష 16 వేలు
9. కె.వి.సుబ్బారెడ్డి ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ -రూ.1 లక్ష 16 వేలు
10. కనుమూరి బాజిబాబు - రూ. లక్ష
11. CAPF ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్,పీలేరు -రూ.లక్ష
12. సత్యనారాయణ కొండమూరి - రూ. లక్ష
13. మడకా రాంబాబు - రూ. లక్ష
14. తెలుగునాడు అంగన్వాడీ యూనియన్ - రూ. లక్ష
15. గుల్లంపూడి ఆనంద్ -రూ.48 వేలు
16. వెలుగు గ్రామ సంఘం, గోకవరం -రూ.30 వేలు
17. ధీరజ్ చౌదరి -రూ.30 వేలు
18. ఎన్.గోకర్ణేశ్వరరావు -రూ.10 వేలు



















## పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ

### బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ మంత్రి సవిత



పెనుకొండ(చైతన్యరథం): గత ప్రభుత్వం గ్రామ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, గ్రామాల అభివృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం ఊటుకూరు పంచాయతీలో మంగళవారం పల్లె పండుగ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అధికారులతో కలిసి పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. పల్లె పండుగలో భాగంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని వివరించారు. గ్రామాల అభివృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం బసవనపల్లి గ్రామంలో మొక్కలు నాటి అనంతరం ఊటుకూరు గ్రామంలో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ హైకోర్టుకు ముగ్గురు కొత్త న్యాయమూర్తులు

### - సుప్రీం కొలీజియం సిఫార్సు

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు కొత్తగా ముగ్గురు న్యాయమూర్తులు రానున్నారు. ఈ మేరకు సుప్రీంకోర్టు కొలిజీయం మంగళవారం వారి నియామకాల కోసం సిఫార్సు చేసింది. న్యాయవాదులు కుంచెం మహేశ్వరరావు, తోట చంద్ర ధనశేఖర్, చల్లా గుణరంజన్‌లను ఏపీ హైకోర్టు న్యాయమూర్తులుగా సుప్రీంకోర్టు కొలిజీయం సిఫార్స్ చేసింది.




## తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో

# వైద్యశాఖ అప్రమత్తం

- 24 గంటలూ అందుబాటులో ఎపిడమిక్ సెల్‌లు
- 9032384168 నెంబరుతో సమన్వయం చేసుకోవాలి
- ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ సంచాలకురాలు పద్మావతి

అమరావతి (చైతన్యరథం): బంగాళా ఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం బలపడి వాయుగుండంగా బలపడే అవకాశమున్నందున వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైందని ప్రజా రోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు కె.పద్మావతి తెలిపారు. దక్షిణ కోస్తా, రాయలసీ మ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించినందున ముందస్తు చర్యలు తీసుకున్నట్టు చెప్పారు.సంబంధిత జిల్లాల్లో ఉన్న ఎపిడమిక్ సెల్‌లు 24 గంటలూ అందుబాటులో ఉంచడంతో పాటు నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు వివరించారు. పునరావాస శిబిరాల వద్ద ఇప్పటికే వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారని, ప్రసవానికి వారం రోజుల ముందే గర్భిణులను ముందుగా నిర్ణయించిన అన్ని సదుపాయాలున్న ప్రభుత్వాసుపత్రులకు తరలించేందుకు చర్యలు చేపట్టారని వివరించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో అక్కడి ఎపిడమిక్ సెల్ నెంబరును ప్రజలకు తెలియజేయాలని, రాష్ట్ర ఎపిడమిక్ సెల్ నెంబరు 9032384168తో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలు సమన్వయం చేసుకుని పనిచేయాలని ఆదేశించారు.

చైతన్యరథం

# 'మద్యం'పై జగన్ పిచ్చిప్రేలాపనలు

- కల్తీ మద్యంతో దోపిడీ ఆగిందనే ఏడుపు
- అత్యంత పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు
- ప్రభుత్వంపై నమ్మకంతో మహిళలు కూడా దరఖాస్తు చేసుకున్నారు
- షాపుల కేటాయింపుపై జగన్ రెడ్డి విమర్శలు హేయం
- జగన్ రెడ్డి కల్తీ బ్రాండ్లతో రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేశారు
- విలువల గురించి మాట్లాడే జగన్ గత ఐదేళ్ల వ్యాపారంపై సమాధానం చెప్పాలి
- సిండికేట్ అయ్యారనే జగన్ వ్యాఖ్యలపై మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం

అమరావతి (చైతన్యరథం): ఐదు సంవత్సరాల పాటు కల్తీ మద్యం వ్యాపారంతో ప్రజల ప్రాణాలు తీసిన జగన్ రెడ్డికి.. నేడు మద్యం షాపుల కేటాయింపు గురించి మాట్లాడే కనీస అర్హత లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం మీడియాతో మాట్లాడుతూ జగన్ రెడ్డి కల్తీ వ్యాపారం నుండి ప్రజల్ని కాపాడాలనే లక్ష్యంతోనే పారదర్శకంగా నూతన ఎక్సైజ్ పాలసీ రూపొందించామన్నారు. ఇందుకోసం కేబినెట్ సబ్ కమిటీ ఆరు రాష్ట్రాల్లో తిరిగి అక్కడి పాలసీలను పరిశీలించిందని తెలిపారు. ప్రభుత్వ విధానాలు, పారదర్శకతను చూసి ఎప్పుడూ, ఎక్కడా లేని విధంగా 3,396 మద్యం దుకాణాలకు దాదాపు 90 వేల దరఖాస్తులు రాగా, ప్రభుత్వానికి రూ.1798 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. మద్యం షాపుల కేటాయింపులో పారదర్శకత చూసి ప్రజలు, వ్యాపారులు అంతా హర్షం వ్యక్తం చేస్తుంటే.. జగన్ రెడ్డికి ఎందుకింత ఏడుపు అని ప్రశ్నించారు. మద్య నిషేధం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి.. ఆ హామీ ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలి. మద్యం తయారీ నుండి అమ్మకం వరకు మొత్తం వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకుని లక్ష కోట్ల రూపాయలు దోచుకున్నాడు. ఇప్పుడు వ్యవస్థ మొత్తాన్ని పారదర్శకంగా మార్చడంతో తన కల్తీ మద్యం ఆదాయానికి గండిపడిందనే బాధతో జగన్ రెడ్డి పిచ్చి పిచ్చిగా వాగుతున్నాడని మంత్రి రవీంద్ర దుయ్యబట్టారు.



### జగన్‌ను ప్రజలే తరిమికొడతారు

గత ఐదేళ్లు జగన్ రెడ్డి కల్తీ మద్యం వ్యాపారం కారణంగా.. వేలాది మంది ప్రజల ప్రాణాలు పోయాయి. లక్షలాది మంది ఆరోగ్యాలు దెబ్బతిని ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్ది లక్ష కోట్ల రూపాయల ప్రజల సొమ్మును దిగమింగిన జగన్ రెడ్డి.. ఇప్పుడు నైతిక విలువలు అంటూ డైలాగులు చెబుతున్నాడు. సిండికేట్లు అంటూ మాట్లాడే జగన్ రెడ్డీ.. నిజంగా సిండికేట్ అయితే ఇన్ని దరఖాస్తులు వచ్చేవా? ఇంత పారదర్శకంగా కేటాయింపులు జరిగేవా? జగన్ రెడ్డి ఐదేళ్ల అరాచకం నుండి బయటపడిన రాష్ట్రంలో వ్యాపారాలు చేసుకోవడానికి ప్రజలు ఇప్పుడిప్పుడే స్వేచ్ఛగా ముందుకు వస్తున్నారు. మహిళలు కూడా మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోవడమే.. ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనం. ఇంత స్పష్టంగా అన్నీ కనిపిస్తున్నా.. దిక్కుమాలిన విమర్శలు చేయడానికి జగన్ రెడ్డి సిగ్గుపడాలి. ఇలానే పిచ్చి పిచ్చి ప్రేలాపనలకు పోతే సహించబోమనే విషయం జగన్ రెడ్డి గ్రహించాలి. ఎక్సైజ్ శాఖ మొత్తాన్ని జగన్ రెడ్డి నిర్వీర్యం చేశాడు. స్కూల్, ఆస్పత్రి, దేవాలయాలకు వెనుకనే మద్యం షాపులు ఏర్పాటు చేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. కానీ.. మేము గుడి, బడి, ఆస్పత్రులకు 100 మీటర్ల పరిధిలో మద్యం షాపు ఏర్పాటు చేయడానికి వీల్లేకుండా చర్యలు తీసుకుంటుంటే.. విమర్శలు చేయడానికి జగన్ రెడ్డి కొంచెమయినా సిగ్గుపడాలి. ఇలాగే దిక్కుమాలిన విమర్శలు చేస్తుంటే జగన్ రెడ్డిని ప్రజలే తరిమికొడతారనే విషయం తెలుసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# పల్లెల్లో ప్రగతి వెలుగులు

- రూ.4,500 కోట్లతో అభివృద్ధి పనులు
- పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉద్ఘాటన

కొరిశపాడు (చైతన్యరథం): పల్లెల అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ వారోత్సవాల్లో రెండోరోజు మంగళవారం బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం పమిడిపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి గొట్టిపాటి.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు 40 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో నిర్మించతలబెట్టిన పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. కొరిశపాడు మండలంలోని అన్ని గ్రామాలకు కలిపి దాదాపుగా రూ.11 కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సీ కాలనీ వాసులు సామాజిక భవనం, మరుగు కాలువల నిర్మాణాలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకురాగా త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పల్లె ప్రగతికి బాటలు వేసి, మునుపెన్నడూ లేనివిధంగా పంచాయతీలను తీర్చిదిద్దుతామని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 4500 కోట్లతో గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు, గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా 30 వేల పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అద్దంకి నియోజకవర్గంలో సుమారు రూ. 60 కోట్లకు పైగా నిధులతో గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, గోకులం షెడ్లు, పంట కాలువలు, ఫారం పాండ్ల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని విమర్శించారు. జగన్ పాలనలో పంచాయతీలను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు



వేగవంతం చేస్తామని ఆయన వెల్లడించారు.

### వైసీపీ పాలనలో గ్రామాలు నాశనం

పండుగలకు గ్రామాలు వేదికగా ఉండేవి, కానీ గత వైసీపీ ప్రభుత్వం సంస్కృతి, సంప్రదాయాలను పక్కన పెట్టి గ్రామాలను నాశనం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఉపాధి హామీ నిధులను ఉపయోగించి గ్రామాలను అభివృద్ధి చేసిందన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వ పెద్దలు ఉపాధి నిధులను పక్కదారి పట్టించి దోచుకున్నారన్నారు. చంద్రబాబు పాలనలో మాత్రమే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు.

### జలజీవన్ మిషన్ నిర్వీర్యం

ఐదేళ్ల జగన్ పాలనలో జలజీవన్ మిషన్‌ను నిర్వీర్యం చేశారని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. అందులోనూ వందల కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడి పేదలకు తాగునీరు ఇవ్వాల్సిన నిధులను కూడా దోచుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఉండే ప్రాంతాల్లో అభివృద్ధి జరగకుండా చేసిన ఘనత వైసీపీదేనని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టి గ్రామాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని, తద్వారా గ్రామాల్లో ప్రగతి పుంజుకుంటుందని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొరిశపాడు మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# ఐఏఎస్‌లకు క్యాట్‌లో చుక్కెదురు

- కేటాయించిన రాష్ట్రాలకు వెళ్లాల్సిందేనని స్పష్టీకరణ
- డీవోపీటీ ఉత్తర్వుల నిలిపివేతకు తిరస్కరణ

ఢిల్లీ: తాము ప్రస్తుతం విధులు నిర్వర్తించే చోటే కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించిన తెలంగాణ, ఏపీ ఐఏఎస్ అధికారులకు చుక్కెదురైంది. వారి పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు క్యాట్ నిరాకరించింది.

గతంలో ఏపీకి కేటాయించినా ఇంకా తెలంగాణలోనే విధులు నిర్వర్తిస్తున్న ఆమ్రపాలి, డి. రొనాల్డ్ రోస్, వాణీప్రసాద్, వాకాటి కరుణ.. తెలంగాణకు కేటాయించినా ఏపీలో విధులు నిర్వర్తిస్తున్న జీ సృజనను తమ సొంత క్యాడర్ రాష్ట్రాలకు వెళ్లాల్సిందిగా ఇటీవల కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, శిక్షణ (డీవోపీటీ) విభాగం ఆదేశాలు ఇచ్చింది. అయితే, డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ పై నలుగురు ఐఏఎస్ అధికారులు క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

ఈ పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారణ చేపట్టింది. ఐఏఎస్ అధికారుల తరపున న్యాయవాదులు వాదనలు వినిపించారు. డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతున్నామని వారు క్యాట్‌కు విన్నవించారు. ఈ నెల 16న రిలీవ్ కావాలని డీవోపీటీ ఆదేశాలు ఇచ్చిందని, అయితే, హైకోర్టు ఆదేశాల మేరకు ఐఏఎస్‌ల అభ్యర్థనను డీవోపీటీ పరిశీలించాలని న్యాయవాదులు కోరారు. డీవోపీటీ నేరుగా నిర్ణయం తీసుకోకుండా, ఏక సభ్య కమిటీని నియమించిందని, కానీ, ఐఏఎస్‌ల కేటాయింపుపై నిర్ణయాధికారం డీవోపీటీకే ఉంటుందని వారు స్పష్టం చేశారు. అలాంటప్పుడు ఏక సభ్య కమిటీ సిఫారసును డీవోపీటీ ఎలా అమలు చేస్తుందని న్యాయవాదులు ప్రశ్నించారు. ఏక సభ్య కమిటీ డీవోపీటీకి ఇచ్చిన నివేదికను ఐఏఎస్ లకు ఇవ్వలేదని వారు క్యాట్ దృష్టికి తీసుకొచ్చారు. కమిటీ నివేదికను ఐఏఎస్ అధికారులకు ఇవ్వకుండానే డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చిందని ఆరోపించారు.

ఈ వాదనలు విన్న క్యాట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వరదల కారణంగా ఏపీలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, అలాంటప్పుడు ఏపీకి వెళ్లి వరద ప్రాంతాల్లో ప్రజలకు సేవ చేయాలని లేదా? అని సూటిగా ప్రశ్నించింది. డీవోపీటీ ఏక సభ్య కమిటీని నియమించినప్పుడే ఐఏఎస్‌లు ఎందుకు స్పందించలేదని నిలదీసింది. ఎందుకు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయలేదని ప్రశ్నించింది. ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకీ పూర్తి అధికారాలున్నాయంటూ స్పష్టం చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని క్యాట్ స్పష్టం చేసింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను వారి వారి క్యాడర్ కేటాయింపుల ప్రకారం ఏపీ, తెలంగాణకు కేటాయించారు. అయితే, ఇప్పుడు ఆ అధికారులు తమకు కేటాయించిన రాష్ట్రాలకు వెళ్లబోమంటున్నారు. ఏ రాష్ట్రానికి కేటాయించిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు.. ఆ రాష్ట్రానికి వెళ్లాలంటూ ఈ నెల 9న కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

చైతన్యరథం

# తాడేపల్లి ప్యాలెస్ ఫెన్సింగ్‌కు రూ.12.85 కోట్ల ఖర్చా?

- చైనా వాల్‌లా జగన్‌రెడ్డి ఇంటికి ఇనుప కంచె
- ప్రజాధనం దుర్వినియోగం చేసి విలాసాలా?
- ఇనుప కంచె చూసి ప్రజలే ఆశ్చర్యపోతున్నారు
- ప్రపంచంలో ఎవరైనా ఇలా నిర్మించుకున్నారా?
- నియంతలు మాత్రమే ఇలా ఏర్పాటు చేసుకుంటారు
- అది సింహం లక్షణమా... పిల్లి కూడా సిగ్గు పడుతుంది
- రూ.5 వేల కోట్ల ఖర్చుకు ఏం సమాధానం చెబుతావు?
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్



మంగళగిరి(చైతన్యరథం): జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విలాసాల కోసం వందల వేల కోట్లు ప్రజాధనం ఖర్చు చేశాడని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారె డ్డి పట్టాభిరామ్ విమర్శించారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ విలాసాలకు నిదర్శనం తాడేపల్లి, రుషికొండ ప్యాలెస్‌లు. బాత్ టబ్‌లు, కబోర్డులు ఇలా ఒకటేంటి మసాజ్ టేబుళ్ల వరకు ప్రజాధనం దుర్వినియోగం చేసి పేదల సొమ్మును ఇష్టానుసారంగా తినేసి సొంత ఖజానాకు చేర్చుకుని మిగిలింది తన విలాసాల కోసం ఖర్చు చేశాడని ధ్వజమెత్తారు. తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ భారీఎత్తున ఇనుప కంచెను పెట్టుకున్నాడు.. ఏ ముఖ్యమంత్రి అయినా, దేశ ప్రధాని, దేశ అధ్యక్షుడైనా ప్రపంచంలో ఇలా ఎవరైనా నిర్మించుకున్నారా? అని ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ ఏర్పాటు చేసిన ఇనుప కంచె దాదాపు 25 నుంచి 30 అడుగులు ఉంటుంది. జగన్ ఇంటి సమీపంలోనే ఎంతోమంది పేదవాళ్లు తమ కష్టంతో రూపాయి రూపాయి కూడబెట్టుకుని ఇళ్లు నిర్మించుకున్నారు. జగన్ ఈ పేద వాళ్ల మొహం చూడకూడదని వాళ్ల ఇళ్లను కూల్చేసి రహదారి చుట్టూ గ్రీనరీ, డిజైనరీ లైట్లు ఏర్పాటు చేసి ఆ రోడ్డులోకి ఏ సామాన్యమైన వ్యక్తిని కూడా అనుమతించలేదు. కానీ కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రోడ్డులో ప్రయాణించడానికి అనుమ తులిచ్చిందన్నారు.

### ఇనుప కంచెను చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు

ది గ్రేట్ వాల్ ఆఫ్ చైనా లాగా.. ది గ్రేట్ ఫెన్సింగ్ ఆఫ్ తాడేపల్లి ప్యాలెస్‌ను చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ప్రపంచంలో ఎవరూ కూడా ఇంటి చుట్టూ ఇలాంటి ఇనుప కంచెను ఏర్పాటు చేసి ఉండరు. ఇంటి చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేయడానికి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారు. జీఏడీ విడుదల చేసిన అధికార సమాచారం మేరకు ఇనుప కంచె ఏర్పాటుకు రూ.12.85 కోట్లు ఖర్చు చేశారు. భద్రత పేరుతో అమరారెడ్డి కాలనీలోని ఇళ్లను రాత్రికి రాత్రే ధ్వంసం చేశారు. దీంతో 318 పేదల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఇళ్లు కూల్చే రోజు మహిళలు అని కూడా చూడకుండా ఈడ్చిపడేశారు. జగన్ ఆ పేదల ఇళ్లను చూడటానికి ఇష్టం లేక కూల్చేశారు. ఇనుప కంచె ఏర్పాటు చేసుకుని లోపల పిల్లిలా ఉండటం సింహమా.. ఇది సింహం లక్షణమా.. ఇది చూస్తే పిల్లి కూడా సిగ్గు పడుతుంది. జగన్ భయం ఖర్చు 12.85 కోట్లా? గతంలో హిట్లర్ కూడా ఇలానే ఉండేవా డు. రాష్ట్రపతి భవన్ చుట్టూ కూడా ఇలాంటి కంచె లేదు. దేశ అధ్యక్షుడు కంటే జగన్‌కు ఏమైనా సెక్యూరిటీ త్రెట్స్ ఉన్నాయా? రాష్ట్రపతి కంటే జగన్ ఏమైనా వీవీఐపీనా? ఇలాంటి ఇనుప కంచె ప్రధాని నరేంద్ర మోదీ ఇంటి చుట్టూ కూడా లేదు.

లిబియాలో గడాఫీ ప్యాలెస్ చుట్టూ, సద్దామ్ హుస్సేన్ ప్యాలెస్ చుట్టూ కూడా పెద్దపెద్ద గోడలు ఉండేవి. ఎవరైతే ప్రజలను అణిచివేసి నియంతలా వ్యవహరిస్తారో వాళ్లు మాత్రమే ఇనుప కంచెలు ఏర్పాటు చేసుకుంటారు. చంద్రబాబు ఇంట్లో లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు ప్రతిరోజూ కొన్ని వందల మంది వస్తున్నారు. ఇదీ ప్రజా పరిపాలన.

### ప్రజాధనం దుర్వినియోగం చేసి విలాసాలా?

తాడేపల్లి ప్యాలెస్ ఇనుప కంచెకే కాకుండా రంగులకు రూ.3వేల కోట్లు, సర్వే రాళ్లపై జగన్ బొమ్మలకు రూ.700కోట్లు, రుషికొండపై విలాసవంతమైన భవనం నిర్మించుకోవ డానికి రూ.600కోట్లు, సాక్షి దినపత్రికకు ప్రకట నల పేరుతో రూ.500 కోట్లు, పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మలకు రూ.13 కోట్లు, తాడేపల్లి ప్యాలెస్‌లో వివిధ రకమైన ఖర్చులకు రూ.15కోట్లు,ఎగ్ పఫ్‌లకు రూ.3.60కోట్లు ఈ విధంగా దాదాపుగా రూ.5000కోట్ల ప్రజాధనాన్ని దుర్వి నియోగం చేశాడు. లక్షల కోట్ల రూపాయలు అప్పులుచేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేశారు.ఈ రూ.5000కోట్లు సక్రమంగా ఖర్చు చేస్తే 3లక్షల మంది వృద్ధులకు 5 సంవత్సరాల పాటు రూ.2500చొప్పున పింఛన్ ఇవ్వొచ్చు. ఆ డబ్బుతో కావాల్సిన మందులు, నిత్యావసరాలకు ఉపయోగించుకునేవారు. జగన్ 3లక్షల మందికి ద్రోహం చేశాడు. అంతేకాకుండా 6 లక్షల మంది పిల్లలకు అమ్మఒడి కింద విద్యనభ్యసించే అవకాశం ఉండేది. 8 లక్షల మంది రైతులకు రైతు భరోసా నగదు వచ్చే అవకాశం ఉండేది.లక్షన్నర ఇళ్లు పేదలకు నిర్మించి ఇచ్చే అవకాశం ఉండేది. పేదవాడికి ఇళ్ల పేరుతో కొన్ని వేల కోట్ల కుంభకోణం చేశాడు.

జగన్‌రెడ్డి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం వల్ల ఎంతోమందికి నష్టం జరిగింది. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఫర్నిచర్‌ను తిరిగి ఇవ్వమంటే చెక్కు రాసి ఇస్తా అంటున్నావు.. ఫర్నిచర్ తిరిగి ఇవ్వడానికి చెక్కు రాయడం కాదు.. రూ.5000 కోట్లకు చెక్కు రాసివ్వు. స్పీకర్ హోదాలో అప్పటి ప్రభుత్వం కోడెల శివప్రసాద్‌కు ఫర్నిచర్ కేటాయిస్తే దానిపై కూడా బ్లూ మీడియాలో లేనిపోని రాతలు రాసి ఆయన్ను దొంగగా చిత్రీకరించి మనోవేదనకు గురిచేసి చేశారు. అకారణంగా తమ అభిమాన నాయకుడు కోడెల శివప్రసాద్‌పై నిందలు వేసి ఆయన మరణానికి కారకుడివ య్యావు. మరి ఇప్పుడు నువ్వు ప్రజాధనం దుర్వినియోగం చేసి ఖర్చు చేసిన రూ.5000కోట్లకు ఏమి సమాధానం చెబుతావు? అని ప్రశ్నించారు. జగన్ ఎలాగో పేదవాడి గురించి ఆలోచించరు.. రూ.5000 కోట్లు ఇస్తే ఆ పేదవాడికి మేమే న్యాయం చేస్తాం. లేకుంటే ప్రజలు నిన్ను క్షమించరు అని స్పష్టం చేశారు.

# జన కంటక జగన్ మద్యంపై నీతులు!

మద్యం మాఫియాకు, సిండికేట్లకు ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిందని, ఈ మాఫియాకు సూత్రధారి..పాత్రధారి మీరు కాదా చంద్రబాబు అని, అత్యంత పారదర్శకంగా నడుస్తున్న ప్రభుత్వ మద్యం షాపులను మూసివేసి వాటిని ప్రైవేటుకు, మీ వాళ్లకు అప్పగించాలన్న ఉద్దేశంతో అవినీతి కోసం వేసిన స్కెచ్ కాదా? అని జగన్‌రెడ్డి ప్రశ్నించారు. ఫక్తు లిక్కర్ వ్యాపారిలా ఆలోచిస్తున్నారు..మీరు అమలు చేస్తున్న మద్యం విధానం రాష్ట్రానికి, ప్రజల భవిష్యత్తుకు ప్రమాదకరం..మీ చర్యలు వెంటనే సరిదిద్దుకోవాలంటూ సుభాషితాలు చెప్పా రు జగన్‌రెడ్డి. అసలు మద్యం విధానంపై మాట్లాడే అర్హత మీకు ఉందా జగన్‌రెడ్డి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మీ హయాంలో మద్యం మాఫియా ఎంతటి సామాజిక విధ్వంసం సృష్టించిందో కళ్లకు కడుతున్నా మద్యంపై సుభాషితాలు, నీతులు చెప్పడానికి సిగ్గు అనిపించడం లేదా? కాలకూట విషం వంటి మందును తాగబోయించి జనాన్ని రోగాల పాలు జేసి మద్యం విక్రయాల ద్వారా వేల కోట్ల రూపాయలను దండుకున్నది మీరు, మీ ముఠా కాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మద్యం మీద ఆదాయం అంటే ప్రజల రక్త మాంసాలతో వ్యాపారం చేయడమేనని సుద్దులు చెప్పిన పెద్ద మనిషి అధికారంలోకి రాగానే సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని నంగనాచి కబుర్లు చెప్పి ఆ వాగ్దానాలన్నింటికీ మంగళం పాడి దేశంలో మరెక్కడా కనీవినీ ఎరగని స్థాయిలో మద్యం కుంభకోణానికి పాల్పడింది మీరు కాదా? ప్రభుత్వ మందు షాపుల్లో నగదు లావాదేవీలకు మాత్రమే అను మతించి స్వాహా పర్వానికి పాల్పడింది మీరు కాదా? మోసకారి మాటలతో అధికారంలోకి వచ్చి మద్యం మహమ్మారిని రాష్ట్రం మీదకు వదిలి జనం సొమ్మును, ఆయురారోగ్యాలను దోచేసిన మీకు మద్యంపై మాట్లాడే అర్హత ఉందా? విషతుల్యమైన మద్యం కారణంగా ఎన్నో తాళిబొట్లు తెగిపోయా యి. ప్రభుత్వ మందు మాయల కారణంగా రూ.18 వేల కోట్లకు పైగా రాష్ట్ర ఆదాయం కోల్పోయినట్లు, మద్యం సరఫరా సంస్థల నుంచి రూ.3,113 కోట్ల వరకు కమీషన్లు మీ ముఠా దండుకొన్నట్లు సమాచారం. దీనికి సమాధానం చెప్పగలరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రతిపక్ష నేతగా ఇంటింటా కాపురాల్లో చిచ్చు పెడుతున్న మద్యాన్ని మూడు దశల్లో నిషేధించి, స్టార్ హోటళ్లలో తప్ప ఎక్కడా మద్యం దొరక్కుండా చేస్తానని అధికారంలోకి వచ్చి గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రాన్ని మద్యధరా సముద్రం చేసి, అభాగ్య జన జీవితా ల్ని ఛిద్రం చేసిన జనకంటక పాలనలో రూ.3.50 లక్షల కోట్ల మేర పేదల రక్తాన్ని కాసు లుగా పిండుకొన్నది నిజం కాదా? రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ వంద బ్రాండ్ల మద్యం తయారీకి అనుమతించినా వాటిలో తమకు ఇష్టమైన పదహారు బ్రాండ్ల అమ్మకాలు ఎక్కు వగా సాగేలా చక్రం తిప్పింది మీరు కాదా? జే బ్రాండ్ మద్యంలో ప్రాణాంతకమైన హానికర రసాయనాలున్నాయని రుజువైనా మద్యం రాబడికి గండికొట్టి, సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలను అడ్డుకోవాలన్నదే లక్ష్యం అంటూ ప్రతిపక్షంపై విషం కక్కి పిచ్చి మందును వెనకేసు కొచ్చింది మీరు కాదా? ప్రముఖ బ్రాండ్లను రాష్ట్రం నుంచి తరిమేసి మీ వాళ్ల డిస్టిలరీల నుంచే అడ్డమైన బ్రాండ్ల మద్యాన్ని కొనిపించి అభాగ్యుల జీవితాలతో మృత్యుక్రీడలాడింది మీ ప్రభుత్వం కాదా? మందుబాబుల గొంతుల్లో గరాటాలు పెట్టి గరళం పోసిన మీ పైశా చికత్వం అంతటితో ఆగకుండా భవిష్యత్తులో వచ్చే మద్యం ఆదాయాన్ని కూడా తనఖా పెట్టి, రూ.40 వేల కోట్ల రుణాలను తెచ్చింది మీ ప్రభుత్వం కాదా? మీ హయాంలో పిచ్చిమందు విక్రయాల విలువ ఏకంగా 44 శాతం పెరిగింది నిజం కాదా? మద్యం తయారీ, సరఫరా, అమ్మకం అన్నీ మీ వాళ్ల పరం చేసి, బార్ల సంఖ్యను పెంచి, వాక్ ఇన్ స్టోర్లు తెరిచి, బెల్టుషాపుల దందా కొనసాగించి, బార్లు, బెల్టు షాపుల్లో అధిక ధరలతో అనధికారికంగా దోచుకున్నది రూ.30 వేల కోట్లని సమాచారం. దీనికి సమాధానం చెప్పే ధైర్యం ఉందా మీకు?

నకిలీ మద్యం బారిన పడిన మందుబాబుల ఆరోగ్యం వేగంగా క్షీణించి ప్రాణాలు కోల్పోయారు. మద్యం తాగే అలవాటున్నా సరే కాలేయం దెబ్బతినాలంటే కనీసం 10 నుంచి 15 ఏళ్లు పడుతుంది. కానీ రాష్ట్రంలో మద్యం తాగే అలవాటున్న వారికి నాలు గున్నరేళ్లలోనే కాలేయం పాడైపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో లభించే నాసిరకం మద్యం వల్లే ఇంత త్వరగా కాలేయం పాడైపోయిందని బాధితులు, వారి కుటుంబసభ్యులు నాడు దుమ్మెత్తి పోసింది నిజం కాదా? మద్యానికి బలైపోయింది నీరుపేదలే. మద్యం అలవాటు మానుకోలేక..వారు కోరుకునే మద్యం దుకాణాల్లో లభించక తప్పనిసరి పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నాసిరకం మద్యాన్ని తాగి మీ పాలనలో పేద, మధ్యతరగతి వారే చివరికి సమిధలు అయ్యారు. నెలల వ్యవధిలోనే ఆరోగ్యం క్షీణించిపోయి ప్రాణాలు కోల్పో యారు. బాధితుల్లో యువత కూడా ఎక్కువగా ఉండటం బాధాకరం. యువత మొదట్లో మద్యం సరదాగా మొదలుపెట్టి తర్వాత దానికి బానిసలైపోతున్నారు. మత్తు చాలక గంజా యి వంటి మాదకద్రవ్యాల వైపు మళ్లారు.

జగన్‌రెడ్డి అయిదేళ్ల పాలనలో కాలకూట విషం మద్యం తాగి దాదాపు పది లక్షల మంది రోగాలబారిన పడ్డారు. విషతుల్యమైన బ్రాండ్లను జనం మీదకు వదలడంతో ఆరో గ్యం దెబ్బతిని వైద్యఖర్చుల రూపేణా అభాగ్యులు నష్టపోయింది రూ.40 వేల కోట్లని సమాచారం. రాష్ట్రంలో మద్యం సేవించేవారు సుమారు 40 లక్షల మంది ఉంటే అందులో 30 లక్షల మంది మద్యానికి బానిసలయ్యారు. రాష్ట్రంలో రోజూ తాగేవారు 30 లక్షల మంది ఉంటారు. రోజూ తాగే వారిని ప్రాతిపదికగా తీసుకుంటే రోజుకు రూ.270 చొప్పున నెలకు రూ.81 కోట్లు అవుతుంది. జగన్ ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో రూ.30 వేల కోట్ల మద్యం అమ్మేలా ప్రభుత్వం బడ్జెట్‌లో అంచనాలు వేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.28,108 కోట్ల విలువైన మద్యాన్ని వైసీపీ ప్రభుత్వం విక్రయించింది. జగన్ ప్రభుత్వానికి మందుబాబులు కొండంత అండగా నిలిచారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ప్రభుత్వంలోనూ రూ.లక్ష కోట్ల మద్యం అమ్మకాలు అనే మాట వినలేదు. కానీ వైసీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో దాదాపు రూ.లక్షన్నర కోట్ల మద్యం విక్రయించి రికార్డు సృష్టిం చింది. షాపుల సంఖ్య తగ్గింపు, ధరల పెంపు వంటివి ప్రజలను మభ్యపెట్టడానికేనని రికార్డు మద్యం అమ్మకాల ద్వారా తేలిపోయింది. ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో రూ.3 లక్షల కోట్ల వరకూ వివిధ సంక్షేమ పథకాల కింద ప్రజల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు చెబుతుంటే అందులో రూ.లక్ష కోట్లు ఒక్క మద్యం రాబడిపైనే జగన్ ప్రభుత్వం సమీకరించింది. పేదలు రోజంతా కష్టపడి రూ.500 సంపాదిస్తే అందులో సగానికి పైగా మందుకే ఖర్చు పెట్టారు. నాటుసారా తాగితే ఎక్కువ, లిక్కర్ తాగితే తక్కువ ప్రమాదం అంటూ తన మద్యం విధానాన్ని అడ్డగోలుగా అసెంబ్లీలోనే సమర్థించుకున్న జగన్‌రెడ్డి ఈరోజు కూటమి ప్రభుత్వ మద్యం విధానాన్ని విమర్శించడం గురివింద సామెతను గుర్తు చేస్తుంది. జగన్‌రెడ్డి సారథ్యం లోని మద్యం మాఫియా ఎంతటి సామాజిక విధ్వంసం సృష్టించిందో కళ్లకు కడుతున్నా మద్యంపై సుభాషితాలు, నీతులు చెప్పడానికి సిగ్గు అనిపించడం లేదా అంటున్నారు ప్రజలు.



నీరుకొండ ప్రసాద్
హైదరాబాద్.
9849625610

చైతన్యరథం

# గుంటూరు ప్రజలకు పెమ్మసాని దసరా కానుక



◆శంకర్ విలాస్ వంతెన 4 లైన్ల విస్తరణ

◆ఆర్ వో బీ నిర్మాణానికి రూ. 98 కోట్లు మంజూరు

◆పెమ్మసాని తొలి ప్రతిపాదనకు నితిన్ గట్కరి ఆమోదముద్ర

◆ఎక్స్ ఖాతా వేదికగా ప్రకటించిన కేంద్ర మంత్రి

గుంటూరు (చైతన్యరథం): దశాబ్దాల గుంటూరు కలలకు గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఊపిరిలూదారు. ప్రజలకు ఏం కావాలో ఎరిగిన నాయకులుగా తన ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. గుంటూరు ప్రజల ట్రాఫిక్ సమస్యలను తీర్చడంలో ప్రధాన పాత్ర పోషించే శంకర్ విలాస్ వంతెన నాలుగు లైన్ల విస్తరణ - ఆర్.ఓ.బి నిర్మాణమే ధ్యేయంగా ముందుకు వెళుతున్న పెమ్మసాని కృషికి కేంద్ర ప్రభుత్వం కూడా మద్దతు ప్రకటించింది. సిఆర్ ఐ ఎఫ్ పథకం కింద ఆయా నిర్మాణాలకు రూ. 98 కోట్లను మంజూరు చేస్తున్నట్లుగా రోడ్ ట్రాన్స్ పోర్ట్, హైవేస్ కేంద్రమంత్రి నితిన్ గట్కరి ఎక్స్ ఖాతా వేదికగా తమ అంగీకారాన్ని సోమవారం రాత్రి ప్రకటించారు. దీంతో గుంటూరు పార్లమెంటు పరిధిలో ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచి గుంటూరు పార్లమెంట్ ప్రజలకు ఇచ్చిన హామీలపైనే పెమ్మసాని దృష్టి పెట్టారు. ఆ ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జులై 30వ తేదీన కేంద్ర, ప్రభుత్వానికి శంకర్ విలాస్ వంతెన విస్తరణ - రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపారు. రూ 108 కోట్ల ప్రతిపాదనలతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా రివైజ్ చేసిన కేంద్ర ప్రభుత్వం రూ. 98 కోట్లను సిఆర్ఐఎఫ్ పథకం కింద అమల్లో ఉన్న రామసేతు పథకం ద్వారా మంజూరు చేయబోతున్నట్లుగా పరోక్షంగా ప్రకటించింది. మరో 3 - 4 రోజుల్లో కేంద్ర ప్రభుత్వం తన అధికారికంగా ప్రకటనను విడుదల చేయబోతుందని సమాచారం.

### గుంటూరుకు వరస కదుతున్న ప్రాజెక్టులు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల కొద్దీ పనిచేస్తున్న పెమ్మసాని నేతృత్వంలో గుంటూరు పార్లమెంటుకు ప్రాజెక్టులు, పరిశ్రమలు క్యూ కడుతున్నాయి అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. అందులో భాగంగానే మొన్న రూ. 250 కోట్ల విలువైన టెక్నాలజీ సెంటర్ అమరావతికి మంజూరు, నిన్న ప్రత్తిపాడు నియోజకవర్గంలో 100 పడకల ఈ.ఎస్.ఐ ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వ ఆమోదం, నేడు శంకర్ విలాస్ నాలుగు లైన్ల విస్తరణ - ఆర్.ఓ.బి నిర్మాణానికి కేంద్రంతో ఆమోదముద్ర వేయించడంలో పెమ్మసాని సఫలీకృతులయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు గుంటూరులోని సంబంధిత శాఖాధికారులతో పెమ్మసాని పలు సమీక్ష సమావేశాలు నిర్వహించడంతోపాటు కేంద్ర ప్రభుత్వం తోనూ అనేకసార్లు సమావేశాలు జరిపారు. ఆదివారాలు, సెలవు దినాలు సైతం రివ్యూ సమావేశాలతో పెమ్మసాని పనిచేస్తూ, అధికారులతో పని చేయించిన సమయంలో కొందరు నొచ్చుకున్నప్పటికీ, ప్రజా సమస్యల పరిష్కారం, డి.పి.ఆర్ లను సిద్ధం చేయడమే లక్ష్యంగా పెమ్మసాని ముందుకు వెళ్లారు. పెమ్మసాని తీసుకున్న ఆ వేగవంతమైన నిర్ణయాల ఫలితంగా కేవలం 2-3 నెలల వ్యవధిలోనే కేంద్ర ప్రభుత్వం స్పందించి దశాబ్దాల కలగా మిగిలిన ఈ ప్రాజెక్టుకు మంజూరుకు నిదర్శనంగా నిలిచింది.

### గాలికి వదిలేసిన గత ప్రభుత్వం

జగన్ ప్రభుత్వంలో అనేక ప్రాజెక్టులు పరిశ్రమల కోసం కేంద్ర ప్రభుత్వం పలుమార్లు స్పందించిన సరే అప్పటి పాలకులు ఏపీ గుంటూరు అభివృద్ధికి మొగ్గుచూపలేదు. 2021 లో గుంటూరు పార్లమెంటు పరిధిలోని 38 నిర్మాణాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తన ఆమోదం తెలియజేస్తూ ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది అందులో చివరి ప్రాధాన్యత క్రమంలో శంకర్ విలాస్ వంతెన నిర్మాణం కూడా ఉంది అయితే జగన్ ప్రభుత్వం వహించిన నిర్లక్ష్యం కారణంగా ఆయా ప్రతిపాదనలు అన్ని వెనక్కి వెళ్ళిపోయాయి. అయితే ఎంపీగా కేంద్ర సహాయ మంత్రిగా పెమ్మసాని గారు బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం నుంచి గుంటూరు అభివృద్ధికి తీసుకున్న జాగ్రత్తల కారణంగా కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గుంటూరు అభివృద్ధికి ఆమోదముద్ర వేసింది.

# ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

◆పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు



మండపేట (చైతన్యరథం): గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం కపిలేశ్వరపురం మండలంలో కోరుమిల్లి, కపిలేశ్వరపురం, అచ్యుతాపురం, వల్లూరు గ్రామాలలో పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా పలు అభివృద్ధి పనులకు మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌ఛార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణతో కలసి ఎమ్మెల్యే వేగుళ్ళ భూమిపూజ చేశారు. తొలుత మండల నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ముందుగా కోరుమిల్లి గ్రామంలో రూ.60 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి అలాగే కపిలేశ్వరపురం గ్రామంలో 44 లక్షలు, అచ్యుతాపురం గ్రామంలో 33 లక్షలు, వల్లూరు గ్రామంలో 12 లక్షలు రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మాణం నకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడా ఇటువంటి అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. వేల కోట్లు అప్పులు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిది అయితే గ్రామాభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు దక్కిందన్నారు. ఇవన్నీ కేవలం మూడు నెలల కాలంలోనే సాధ్యపడ్డాయని భవిష్యత్తులో రాష్ట్రంలో ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే వేగుళ్ళ అన్నారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరపురం మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.



# పల్లెల్లో అభివృద్ధి పండుగ కూటమి ప్రభుత్వ లక్ష్యం

◆ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల (చైతన్యరథం): పుట్లూరు మండలంలో పల్లె పండుగ వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని అరకటవేముల గ్రామంలో 10 లక్షల రూపాయల జాతీయ ఉపాధిహామీ పథకం కింద చేపట్టే పనులకు శిలా ఫలకం ను ప్రారంభించి, సీసీ రోడ్లు నిర్మాణం కొరకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ భూమి పూజ చేశారు. ఆ తర్వాత గోకులం పథకం కింద లబ్ధిదారుడు వెంకటరమణ చెందిన 3 సెంట్ల స్థలంలో షెడ్ కి భూమి పూజ చేశారు. 2024-25 సం.నికి గాను పప్పుశెనగ విత్తనాలును ఎమ్మెల్యే శ్రావణి శ్రీ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వములో పల్లెల్లో అభివృద్ధి పండుగే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సహకారాలతో గ్రామాల్లో ప్రగతికి బాటలు వేస్తామని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తెలియజేసారు.

# ఈ ప్రభుత్వంలో రైతులకు కరెంట్ కష్టాలు ఉండకూడదు

◆ప్రాధాన్యత వారీగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయాలి

◆సిబ్బంది కొరత ఉండకూడదు.. లో ఓల్టేజ్ సమస్య రాకూడదు

◆శ్రీ సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన



రాప్తాడు (చైతన్యరథం): గత ప్రభుత్వంలో లాగా.. ఇప్పుడు రైతులకు విద్యుత్ కష్టాలతో పంటలు ఎండిపోవడం వంటి పరిస్థితులు ఉండకూడదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈగా బదిలీపై వచ్చిన సురేంద్ర, ఈఈ శివరాం ఎమ్మెల్యే సునీతతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతతో పాటు ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్‌ని కలిశారు. ఈ సందర్భంగా రాప్తాడు నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ సమస్యల గురించి చర్చించారు. ప్రధానంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల కోసం సంవత్సరాల తరబడి రైతులు ఎదురు చూస్తున్నారన్నారు. ప్రధాన్యత వారిగా ట్రాన్స్ ఫార్మర్లు వచ్చేలా చూడాలన్నారు. అలాగే చాలా లో ఓల్టేజ్ సమస్య ఉందని.. దీనిని నివారించాలన్నారు. సిబ్బంది కొరత కారణంగా రైతులు, ప్రజలు కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఉందన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని సునీత సూచించారు. కొన్ని గ్రామాల్లో విద్యుత్ వైర్లు చాలా కిందకు ఉన్నాయని..దీని వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని.. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి వాటిని సరిచేయాలన్నారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అంశాల మీద క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలిస్తామని.. సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ఎస్ఈ సురేంద్ర, ఈఈ శివరాం చెప్పారు.

# పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాల్లో ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు (చైతన్యరథం): గుడ్లూరు మండలంలో రెండవ రోజు పల్లె పండుగ కార్యక్రమంలో అధికారులు కూటమి నేతలుతో కలిసి కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో రెండవ రోజు మంగళవారం గుడ్లూరు మండలంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా దారకానిపాడు గ్రామంలో 11 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్లు,



దప్పలంపాడు గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండుగ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగుతుందని, కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే 15వ ఆర్థిక సంఘం నుంచి పంచాయతీలకు నిధులు విడుదల చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల రూపురేఖలను మార్చేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

◆ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): గ్రామ పంచాయతీల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందనీ గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల రూపురేఖలను మార్చే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మంగళవారం సాయంత్రం పల్లె పండుగ%-%పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా విజయవాడ రూరల్ మండలాలు అయిన అంబాపురం గ్రామంలో రూ.35 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి, పి.నైనవరం గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో 250 మీటర్ల సిసి రోడ్, డ్రైన్ నిర్మాణానికి, పాతపాడు గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో 170 మీటర్ల సీసీ రోడ్డు, నున్న లో రూ.25 లక్షల వ్యయంతో రెండు సీసీ రోడ్లకు అలానే గ్రామపంచాయతీ నిధులు రూ.51.90 లక్షల వ్యయం తో నిర్మించనున్న 436 మీటర్ల సీసీ రోడ్లు క యార్లగడ్డ వెంకట్రావు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు, రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనుల్ని చేపట్టనున్నట్టు వివరించారు. గత ఐదేళ్లల్లో గ్రామాల అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు. గత ప్రభుత్వం సంక్షేమం పేరుతో అభివృద్ధిని విస్మరించిందని, కానీ కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్ళుగా భావించి పని చేస్తుందని చెప్పారు. ఈ ప్రాంతంలో వరద బాధితులను ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆదుకుందని స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమి వచ్చాక రూ.4500 కోట్లను గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేస్తుందని చెప్పారు. అన్ని విషయాల్లో రాష్ట్రాన్ని దిగజార్చిన ఘనత గత పాలకులకే చెందుతుందని, 164 సీట్లు ఇచ్చిన రాష్ట్ర ప్రజల కోసం రాత్రింబవళ్లు సీఎం చంద్రబాబు కష్టపడుతున్నారని చెప్పారు . గత ముఖ్య మంత్రి పాలనకు నేటి ముఖ్య మంత్రి పాలనకు తేడాను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. గన్నవరం నియోజకవర్గం అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నానని వెంకట్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబురావు, మండల పార్టీ అధ్యక్షులు గొడ్డల్ల చిన రామారావు, ఆళ్ల గోపాల కృష్ణ, స్థానిక నాయకులు సీతయ్య నాయక్, భవాని, శ్రీదేవి, చిన్నపురెడ్డి, కొండేటి వెంకటరత్నం, నాగేశ్వరరావు, బెజవాడ శీను, ధూళిపాళ్ల దేవేందర్‌రావు, నబి, పండు చిన్నబాబు, పండు, చినబాబు, శ్రీనివాస్‌రెడ్డి మాదు శివరాంప్రసాద్, పోలారెడ్డిసామిరెడ్డి, కోటిరెడ్డి మహేశ్వరరావు, గంప శ్రీనివాస్ యాదవ్, అధికారులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



# టీఎన్ఏటీయూ ఆధ్వర్యంలో లక్ష విరాళం

◆ విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రికి అందజేత

అమరావతి (చైతన్యరథం): తెలుగునాడు అంగన్వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు అచంట సునీత ఆధ్వర్యంలో తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ (టీఎన్ఏటీయూ) సభ్యులు మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి విజయవాడ వరద బాధితులకు తమవంతు ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. "ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఏపీ అతలాకుతలమైంది. ముఖ్యమంగా గత 100 ఏళ్ళ చరిత్రలో చూడని వరద విజయవాడను ముంచేసింది. వాగులు, ప్రాజెక్టులు పొంగడంతో కృష్ణానదికి భారీగా వరద వచ్చింది. దీంతో లక్షలాది మంది సర్వస్వం కోల్పోయారు. ప్రకృతి ప్రకోపానికి చెల్లాచెదురైన బాధితుల సహాయార్థం తమవంతుగా విరాళం అందించడం జరిగింది." అని తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ సభ్యులు వెల్లడించారు.



# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమాలు

◆ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి (చైతన్యరథం) : గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమాలు చేపడుతున్నామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. నాడు టీడీపీ ప్రభుత్వం వేసిన రోడ్లు తప్ప వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎక్కడా ఒక్క రోడ్డు నిర్మాణం జరగలేదన్నారు. మంగళవారం పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా రాజుపాలెం మండలం ఇనిమెట్ల గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు, బలిజేపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో సీసీరోడ్, గణపవరంలో రూ.10 లక్షలతో రోడ్లు, డ్రైన్స్, గోకులం షెడ్ల కు శంకుస్థాపన చేశారు. ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన అనంతరం తిరిగి మన పల్లెలు అభివృద్ధి బాట పడుతున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభల్లో ఆమోదించిన 30 వేల పనులకు సంబంధించిన పనులు ప్రారంభం కావడం సంతోషంగా ఉందని కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల కోసం నా ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి

◆ వెల్లడించిన టీడీపీ ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజల కోసం తన ఇంటి తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. వెంకటరాయుడు పేట గ్రామంలో పల్లె పండగ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో తనను ఎంతో ఆదరించి సహకరించి గొప్ప విజయాన్ని కట్టబెట్టిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉన్నాను అన్నారు. గ్రామానికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి బాటలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. త్రాగునీరు, రహదారి సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పిస్తానని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రభుత్వ సహకారంతో ముందుకు వెళుతున్నాను అని అన్నారు. మెడికల్ కళాశాల పార్వతీపురానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గం ప్రజలు తమకు ఎప్పుడు అవసరమైన తన ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని వచ్చి సమస్యలు తెలియజేస్తే పరిష్కారానికి ముందు ఉంటానన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే వివరించారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల సంక్షేమం ఒకవైపు రాష్ట్ర అభివృద్ధి మరోవైపు రెండు కళ్ళుగా భావించి మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రభుత్వం పల్లెల అభివృద్ధి కోసం మళ్ళీ పండగ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

◆ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు

జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): రైతులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని లబ్ధి పొందాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు అన్నారు. శ్రీనివాసపురం గ్రామంలో వ్యవసాయ అధికారి పోషరావు ఆధ్వర్యంలో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి హాజరైన దాసరి శేషు మాట్లాడుతూ... రైతుల కోసం ఈ ప్రభుత్వం ఎన్నో పథకాలను తీసుకువచ్చిందని, వాటిని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా ఏర్పాటు చేయడం ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతుల పట్ల ఉన్న ప్రేమ, చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్స్ 90 శాతం రాయితీతో ఇస్తుందని, గడ్డి విత్తనాలు, పశుధాన సబ్సిడీ ఇస్తుందన్నారు. పామాయిల్ రైతులకు స్ప్రేర్ పనిముట్లకు నగదు ఇస్తున్నారని ఇలాంటి వాటిని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంపై



కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చంద్రశేషు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యడ్లపల్లి రాధిక, ఎంపిటిసి జజ్జవరపు తాతారావు, నాయకులు, పొల్నాటి సత్యనారాయణ, తడికల దావీదు, తాళ్లూరు వెంకటేశ్వరరావు, రాగాని శ్రీను, పొల్నాటి ఉదయ్ కుమార్, ఎలికే తాతారావు, శ్రీనివాసపురం వ్యవసాయ అధికారి ముదునూరి షాలిని, రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

# భారతజాతి గర్వించదగ్గ వ్యక్తి అబ్దుల్ కలాం

◆ టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

మంగళగిరి (చైతన్యరథం): భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత ఏపీజే అబ్దుల్‌కలాం జయంతి వేడుకలను టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని పలువురు నాయకులు కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి అబ్దుల్ మజీద్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని మాట్లాడుతూ... తమిళనాడు రాష్ట్రంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్‌కలాం భారత అణురంగంలో అత్యున్నతస్థాయికి చేరి అనేక సేవలు అందించిన గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు. భారతజాతి గర్వించదగిన విలక్షణ వ్యక్తిత్వం, నిరాడంబరమైన జీవనం కలిగిన మరపురాని మహా మనిషి కలాం అని, స్వామి వివేకానంద తర్వాత అంతటి వ్యక్తి అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఒక ముస్లీం వ్యక్తిని రాష్ట్రపతిని చేయడంలో సీఎం చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించినట్లు చెప్పారు. ముస్లీం సామాజికవర్గానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవాద దుర్గారావు,



షేక్ ఫిరోజ్, మహమ్మద్ ఆరిఫ్, షేక్ అన్వర్, షేక్ జిలాని, పఠాన్ రియాజ్ ఖాన్, షేక్ సమీర, షేక్ మస్తాన్ వలీ, షేక్ ఖాసీం, షేక్ రసూల్, మద్దిరాల రమేష్, కోసూరి రాజశేఖర్, విన్నకోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# జగన్‌ను జీవితాంతం జైలులో పెట్టినా తప్పులేదు

◆మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

◆రావులాపురం, గండిగనుములలో పల్లె పండగ

వినుకొండ (చైతన్యరథం): జే-బ్రాండ్ల జగన్ రెడ్డిని జీవితాంతం జైల్లో పెట్టినా మద్యం కుంభకోణంలో అతడు చేసిన పాపాలు పోవని తెలుగుదేశం పార్టీ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అయిదేళ్లు ప్రజల రక్తమాంసాలతో వ్యాపారం చేసిన రాక్షసుడికి అసలు కూటమి ప్రభుత్వం విధానాలపై మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. జగన్ దుర్మార్గపు విధానాలను సంస్కరించి అత్యంత పారదర్శకంగా నూతన విధానం తీసుకువస్తే పసలేని పిచ్చి విమర్శలు చేస్తున్నారని మంగళవారం ధ్వజమెత్తారాయన. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా బొల్లాపల్లి మండలం రావులాపురం, గండిగనుములలో మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలిసి పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీవీ భూమి పూజ నిర్వహించి శిలాఫలకాలు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన ఆయన జగన్ పాలన లో నాసిరకం మద్యం సరఫరా చేసి 30 వేల మంది అక్కాచెల్లెళ్ల తాళిబొట్లు తెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.50 ఉన్న మద్యం రూ.250 చేసి దోచుకుంది వాస్తవం



కాదా అని నిలదీశారు . రాష్ట్ర ప్రజలు ఆ జగన్, ఆ అవినీతి ప్రభుత్వం వద్దని ఇంటికి సాగనంపారని గుర్తు చేశారు. నాడ జగన్‌రెడ్డి తెచ్చిన తప్పుడు విధానాన్ని పూర్తిగా సంస్కరించి.. పారదర్శక విధానం తెస్తే దానిపైనా విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రూ.99కే నాణ్యమైన మద్యాన్ని అందజేయబోతున్నారన్నారు. టెండర్లు పిలిచి లాటరీ పద్దతిలో మద్యం దుకాణాలు కేటాయించారని, కలెక్టర్లు, ఐఏఎస్‌ల సమక్షంలో పారదర్శకంగా చేశారన్నారు. దీనికి పూర్తివిరుద్ధంగా సాగిన జగన్ జమానాలో ఆయిదేళ్లపాటు డిజిటల్ పేమెంట్లకు కూడా అవకాశం ఇవ్వకుండా వాళ్ల కొంపలు, గోదాములన్నీ నోట్ల కట్టలతో నింపేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం, కల్తీ మద్యాలు తాగి ప్రజల ఆరోగ్యాలు గుల్ల అయ్యాయని, ఆస్పత్రుల ఖర్చులు తడిసిమోపెడయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో 100కోట్ల మద్యం అవినీతి కేసులో సీఎంగా ఉన్న కేజ్రీవాల్‌ను నెలల పాటు జైలులో పెట్టారని, ఆ లెక్కన చూస్తే లక్షకోట్లు కొట్టేసిన జగన్‌ను ఎన్ని జైళ్లలో పెట్టాలి? ఎన్ని రోజులు చిప్పకూడు తినిపించాలని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్‌రెడ్డి ల్యాండ్, శ్యాండ్, మైన్స్‌లో ఎంత కొల్లగొట్టారో అన్నీ బయటకు వస్తాయని, ఇప్పటికే సీఐడీ కేసులు పెట్టిందన్నారు. లిక్కర్ కేసులో అతడి ఆత్మ వాసుదేవరెడ్డిని కీలుబొమ్మగా పెట్టి కథ నడిపించారన్నారు. ఆ కేసులో ఎప్పటికైనా జగన్‌రెడ్డి కూడా జైలుకుపోవడం ఖాయమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తే వైకాపాకు సింగిల్ డిజిట్ కూడా ఉండదని హెచ్చరించారు. ఇదే సమయంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం కోసం నిరంతరాయంగా కృషి చేస్తుందన్నారు ఎమ్మెల్యే జీవీ. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పల్లె పండగ నిర్వహిస్తున్నామని, ఒక్కో నియోజకవర్గానికి రూ.10 కోట్ల చొప్పున నిధులు కేటాయించారన్నారు.

# నేటి తరానికి అబ్దుల్ కలాం ఒక స్ఫూర్తి

◆ఎమ్మెల్యే గళ్ళా మాధవి నివాళి



గుంటూరు (చైతన్యరథం) : నేటి తరానికి అబ్దుల్ కలాం ఒక స్ఫూర్తి అని ఆయన చూపిన మార్గాన్ని ఈతరం యువత అనుసరించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వ్యాఖ్యానించారు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని అబ్దుల్ కలాంకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... అబ్దుల్ కలాం అంటే ఒక స్ఫూర్తి శిఖరమని, పరిణతి సాధించిన అరుదైన వ్యక్తిత్వం ఆయన సొంతమన్నారు. దేశ అణు, శాస్త్రీయ రంగాలకు సరికొత్త మార్గనిర్దేశనం చేసిన దార్శనికుడని ఎమ్మెల్యే కొనియాడారు. ఆ మానవతావాది జయంతి సందర్భంగా ఆయన సమాజానికి చేసిన సేవలను స్మరించుకుందామని, నిరాడంబరంగా జీవించి అసామాన్య విజయాలను అందుకున్న "మిస్సైల్ మ్యాన్" అబ్దుల్ కలాం పేరు తలచుకుంటే చాలు మన సంకల్పబలం రెట్టింపు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుఖవాసి శ్రీనివాస్, మొవ్వా వేణు బాబు, యాకోబు, కదిరి సంజయ్, గుర్రం ప్రసాద్, రమణమ్మ, చింతకాయల రామారావు తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధికి సహకరించాలి: నగర మున్సిపల్ కమిషనర్‌ను కోరిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని గుంటూరు నగర మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులుని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. మంగళవారం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో కమిషనర్‌ని కలిసి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల ప్రతిపాదనలు, పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ప్రధానంగా సంపత్ నగర్ ప్రధాన రహదారి విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. సంఘ సంస్కర్తల విగ్రహాల ఏర్పాటు కోసం నియోజకవర్గంలో ఒక ఐలాండ్ ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గంలో అనేక చోట్ల వీధి దీపాలు వెలగటం లేదని వాటికి మరమ్మతులు చేయాలని, కొన్నిచోట్ల కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. గుజ్జనగుండ్లలోని వాయి బ్రహ్మణ కాలనీలో "బీసి కమ్యూనిటీ హాల్ నిర్మానికి సహకరించాలన్నారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్య పారిశుధ్యం అని వాటిని మెరుగుపరచటానికి కావాల్సిన సిబ్బందిని, కొత్త యంత్రాలను ఏర్పాటు చేయలని కోరగా వాటిపై కమిషనర్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.



# ఐదేళ్లు చేసిన అరాచకాల నుంచి వైసీపీ నేతలెవరూ తప్పించుకోలేరు

◆చెంఘీజ్‌ఖాన్‌పేటలో పల్లె పండగలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట (చైతన్యరథం): చేతుల్లో అధికారం ఉంది కదా అని అయిదేళ్ల పాటు చేసిన అరాచకాల నుంచి వైకాపా నాయకులెవరూ తప్పించుకోలేరని చిలకలూరిపేట తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. నాటి దాడులు, దుర్మార్గాలపై ఇప్పుడు సీఐడీ నమోదు చేస్తున్న కేసుల తో కొన్ని రోజులుగా వారి వెన్నులో వణుకు పుడుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్రం కార్యా లయం, చంద్రబాబు నివాసంపై దాడి, ఆయన అక్రమ అరెస్టు సందర్భంగానే నిప్పుతో ఆడుకోవ ద్దని హెచ్చరించామని, ఇప్పుడా ఫలితాలనే అనుభవిస్తున్నారన్నారు. యడ్లపాడు మండలం చెంఘీజ్‌ఖాన్‌పేటలో మంగళవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పల్లె పండగ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల నిర్మాణాలకు భూమిపూజ, శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. కొండవీడు మేజర్ కాల్వ పరిధిలోని రైతులు ఎమ్మెల్యే ప్రత్తిపాటిని కలిశారు. కొండవీడు మేజర్ కాల్వలో చెత్త పేరుకుపోవడంతో పాటు కొన్నిచోట్ల లీకేజీల బెడదతో పొలాలకు సక్రమంగా నీరందడం లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. లీకులు ఏర్పడి నీరు వృథాగా పోతుందని, ఫలితంగా దీని పరిధిలోని వందలాది ఎకరాలకు సాగునీరందడం కష్టమవుతోందని చెప్పారు. క్షేత్రస్థాయి నుంచే ఎన్నెస్పీ డీఈకి ఫోన్ చేసి సమస్య తీవ్రతను ఎమ్మెల్యే ప్రత్తిపాటి వివరించారు. తక్షణమే కొండవీడు మేజర్ కాల్వలో చెత్త తొలగించి లీకులకు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని పంట కాల్వలకు మరమ్మతులు చేపట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు రాయితీపై అందించే డ్రోన్లు, ఇతర పరికరాల విషయమై వ్యవసాయశాఖ ఏడీఈతో మాట్లాడారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ వైకాపా - కూటమి ప్రభుత్వానికి మధ్య తేడా ఏంటో తెలుసుకోవడానికి పల్లె పం డగ వంటి కార్యక్రమాలే ఉదాహరణ అన్నారు. నాటి అయిదేళ్లు కొట్టండి, చంపండి అంటూ హిం స, విద్వేషాలతో అభివృద్ధిని బలిపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఇప్పుడు సీఐడీ కేసుల రూపంలో చేసిన తప్పులకు శిక్ష అనుభవించబోతున్నారని అన్నారు. చేసిన తప్పులకు ఈ అయిదేళ్లు వాళ్లకు పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టే తిరగడానికి సరిపోతుందని ఎద్దేవా చేశారు.

# కూటమి వచ్చింది - పల్లెల్లో పండుగ తెచ్చింది

◆ పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో పాల్గొన్న గొట్టిపాటి లక్ష్మి



దర్శి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది... పల్లెల్లో పండుగ తెచ్చిందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ వ్యాఖ్యానించారు. మంగళవారం దర్శి మండలం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా జముకులదిన్నె, సామంతపూడి, పాపిరెడ్డి పాలెం, బండివెలిగండ్ల గ్రామాలలో ఆమె పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ... గ్రామ స్వరాజ్య స్థాపన కోసం ఆనాడు గాంధీ కన్న కలలను నేడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండుగను ప్రారంభించి అభివృద్ధి పనులు ప్రారంభించారని అన్నారు. ప్రతి పల్లె ప్రగతి వైపు పయనించాలని రోడ్లు, డ్రైన్‌ల నిర్మాణం, తాగు సాగునీటి కోసం మెరుగైన వసతులు గ్రామాలలో ఏర్పాటు చేయాలన్న మహోన్నత లక్ష్యంతోనే పంచాయతీ వారోత్సవాలను ఒక పండుగలాగా నిర్వహించుకుంటున్నామని, రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సీమల అభివృద్ధికి రూ.4,500 కోట్లు కేటాయించిన ఘనత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి దక్కిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల పనులను చేపట్టే కార్యక్రమంలో భాగంగా ఈ పల్లె పండుగ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని, ఈ సందర్భంగా మూడు వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, 500 కిలోమీటర్ల మేర తారు రోడ్లు 25 వేల గోకులాలు, పదివేల వాన నీటి సంరక్షణ కందకాలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాల అభివృద్ధి పండుగకు నాంది పలికిన ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వమని లక్ష్మీ తెలిపారు.

# మద్యం షాపులకు దేవుళ్ళ పేర్లు పెట్టకుండా చర్యలు తీసుకోవాలి

◆ప్రభుత్వాన్ని కోరిన రాష్ట్ర బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన మద్యం పాలసీ టెండర్లు, లాటరీల ప్రకారం ఈ నెల16వ తేదీ నుంచి నూతన మద్యం షాపులు ప్రారంభమయ్యే సందర్భంలో మద్యం షాపులకు వివిధ మతాలకు చెందిన దేవుళ్ళ పేర్లతో బోర్డులు పెట్టకుండా చూడాలని రాష్ట్ర బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో గతంలో 2014 -2019



వరకు వున్న నాటి టీడీపీ ప్రభుత్వం మద్యం షాపులకు దేవుళ్ళ పేర్లు పెట్టకూడదని జీవో ఇచ్చారని, అదే జీవోను ఈ ప్రభుత్వంలో కూడా కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. వివిధ మతాల భక్తుల మనోభావాలను, ఆధ్యాత్మికత గౌరవాన్ని చాటిచెప్పేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. దేవుళ్ళ పేరుతో ఈ అపచార కార్యక్రమం జరగకుండా చర్యలు తీసుకోవాలని శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినప్పటికీ ఆయా మద్యం షాపులకు దేవుళ్ళ పేర్ల బోర్డు తగిలించకుండా మద్యం వ్యాపారం చేసుకునేలాగా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మతాల ప్రార్థనాలయాలు, ప్రార్థన స్థలాల, పాఠశాలలు, కళాశాలల వద్ద షాపులు ఏర్పాటు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, స్వాతంత్ర సమరయోధులు, జాతీయ నాయకుల పేర్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.